## సుభాన్ సేట్ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 26(నినాదం) :** సంగారెడ్డి పట్టణంలోని శాంతి నగర్ నివాసి సుభాన్ సేట్ మృతి పట్ల సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం జరిగిన సుభాన్ సేట్ అంత్యక్రియలకు ఎమ్మెల్యే హాజరై, మృతుడి పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. సుభాన్ సేట్ మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియల క్రతువులో ఎమ్మెల్యేతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతుడికి వీడ్కోలు పలికారు.?ఎమ్మెల్యే వెంట పట్టణ కార్యదర్శి నర్సింలు, కౌన్సిలర్ జాఫర్, మాజీ కౌన్సిలర్లు మాజిత్, విష్ణు, అలాగే నాయకులు మసూద్, అజీమ్, దిడ్డి విఠల్, అఖిల్ తదితరులు పాల్గొని మృతుడికి నివాళులర్పించారు.

## బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 26 (నినాదం):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు ప్రోత్సహిస్తున్నాయి. తాజాగా శంషాబాద్ ప్రాంతానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాహుల్, జై కృష్ణ తమ అనుచరులతో కలిసి ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో చేరికలు జరిగాయి. పార్టీలోకి వచ్చిన నాయకులకు ఆయన గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కీలక నేతలు తరలి వస్తున్నారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేశారు పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మెలగాలి. పార్టీ ఆశయాల కోసం నిబద్ధతతో పనిచేయాలి. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రగతినగర్ జడ్పీ హైస్కూల్ స్థలాన్ని కాపాడాలని స్థానికుల నిరసన ప్రదర్శన





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ స్థానిక పౌరులు స్కూల్ ప్రాంగణం ముందు పే కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పాఠ శాల స్థలంపై జరుగుతున్న ఆక్రమణ ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ అధి కా రులు వెంటనే జోక్యం చేసుకుని స్కూల్ భూమిని రక్షించాలని కోరారు. ఈ సందర్భంగా నిరసన కారులు మాట్లా డుతూ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందిస్తున్న ఈ పాఠశాలపై ఎలాంటి అక్రమ చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. స్కూల్ ప్లేగ్రౌండ్‌ను ఆక్రమించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు. స్థానికులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని "స్కూల్ భూమిని కాపాడాలి", "విద్యను రక్షించాలి" వంటి నినాదాలతో నిరసన తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

## ఆర్యవైశ్యుల సంక్షేమానికి సహకారం

**అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్.**





**అమీన్ పూర్, ఏప్రిల్ 26,(నినాదం):** అమీన్ పూర్ మండలం లోని ఆర్యవైశ్యుల సంక్షేమానికి ఎల్లప్పుడు సంపూర్ణ సహకారం అందిస్తామని అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ అన్నారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత జయంతి పురస్క రించుకొని ఆదివారం బీరంగూడ మల్లి కార్జున స్వామి దేవాలయం ప్రాంగ ణంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, జ్ఞానేశ్వర్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సమ సమాజ దార్శనికుడు : మురుకుంట్ల అరవింద్



**ఎల్‌బి నగర్, ఏప్రిల్ 26,(నినాదం):** శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సమ సమాజ దార్శనికుడు మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఆదివారం సరూర్ నగర్ లో జగద్గురు తత్వవేత్త సంఘసంస్కర్త కాలజ్ఞాన సృష్టికర్త శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 333 ఆరాధన మహోత్సవాలు ఉత్సవ కమిటీ చైర్మన్ రాయబండి పాండురంగ చారి అధ్యక్షులు మారోజు రామాచారి నాయకత్వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మురుకుంట్ల అరవింద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కొంద్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్ జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు కాసాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దివ్య కరుణతో సమాజం సుభిక్షంగా ఉండాలి

**బిఆర్ ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్.**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం) :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం 125 – గాజులరామారం డివిజన్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నూతన దేవాలయ ప్రాంగణంలో గాజుల రామారం – షాపూర్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతిని, సామరస్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పడమే కాకుండా స్త్రీ ఆత్మ అభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని ఈ సృష్టికి తెలియజేసిన లోకమాత పార్వతి దేవి అంశ అయిన వాసవి కన్యకా పరమేశ్వరి మాత కృపాకటాక్షాలు భక్తులపై సంపూర్ణంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్లు వాసా శ్రీనివాస్ గుప్తా, పవన్ కుమార్ గుప్తా, ఆకుల ప్రసాద్ గుప్తా, సభ్యులు దేవరశెట్టి జగదీష్, ఆకుల ప్రభాకర్ గుప్తా, శేఖర్, లక్ష్మణ్, హర్ష, చందు, వంశీ, సుబ్బారావు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, నాయకులు అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, సాయిబాబా, అజయ్ గుప్తా, సంగమేష్, ప్రసాద్, భాస్కర్, గోపాల్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు. స్త్రీ ఆత్మ అభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి





లోకానికి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 – చింతల్ డివిజన్ హెచ్ఎంటి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో చింతల్, కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూలూరి విజయకుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజ్, ఇల్లందుల కృష్ణ, వాడగూరి రాజు, ఉపాధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్, వీరేంద్ర గుప్తా పాల్గొన్నారు.

**కొంపల్లిలో ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు.**

సిఎంసి కొంపల్లి సర్కిల్ ఎన్సీఎల్ కాలనీలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో వాసవి ఆర్యవైశ్య సంఘం సుచిత్ర అండ్ కొంపల్లి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిధిగా హాజరై అమ్మవారికి పంచామృతాభిషేక, విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థపాక అధ్యక్షులు చిట్టిమిళ్ల శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి తోట బిక్షపతి, కోశాధికారి వడకంటి వెంకటేశం, సభ్యులు షీలా రాము, ఐతా రాములు, పెద్ది సురేష్, మాశెట్టి శివ కుమార్,మోర్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారాం డివిజన్ పరిధిలోని బతుకమ్మ బండ దేవేందర్ నగర్ లో వెలసిన నల్ల పోచమ్మ అమ్మవారి కళ్యాణం మహోత్సవ వేడుకలకు మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ హాజరై నల్ల పోచమ్మ అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆ నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ను శాలువా తో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పూలమ్మ, సంగయ్య, మంజుల, వీరప్ప, శివప్ప, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేలిన బస్సు టైరు

**ఇబ్బంది పడిన ప్రయాణికులు**



**వికారాబాద్, ఏప్రిల్ 26(నినాదం ):** వికారాబాద్ పరిగి మధ్య ఆదివారం ఆర్టీసీ బస్సు టైరు పేలిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందికి గురైయ్యారు. ఎండల ప్రభావమో లేక కాలం చెల్లిన టైరు కావడంతో నో టైరు పలిపోయింది. దీంతో ప్రయాణికులు మండుటెండలో నిలబడాల్సి వచ్చింది. బస్సు వేగంగా నడుస్తున్నప్పుడు ఈలాంటి ఘటన జరిగితే బస్సు అదుపు తప్పే ముప్పు ఉంటుందని ఈలాంటి ఘటనలు జరగకుండా సంబంధిత సిబ్బంది ముందు జాగ్రతలు తీసుకోవాలని ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సంగారెడ్డి నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్, ఐఏఎస్ బాధ్యతల స్వీకరణ



**సంగారెడ్డి బ్యూరో , ఏప్రిల్ 26 (నినాదం):** సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్, ఐఏఎస్ ఆదివారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇంతకు ముందు ఆయన నారా యణపేట జిల్లా కలెక్టర్ గా పనిచేశారు. ప్రభుత్వ బదిలీలో భా గంగా ఆయన సంగా రెడ్డి జిల్లాకు కలెక్టర్ రావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ జిల్లా అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాధురి, కలెక్టరేట్ సిబ్బంది నూతన కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత వైద్య సేవలలో శ్రీరామ క్లినిక్ సేవలు అభినందనీయం

**మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్.**





**జవహర్ నగర్, ఏప్రిల్ 26 ( నినాదం):** ఉచిత వైద్య సేవలలో శ్రీరామ క్లినిక్ సేవలు అభినందనీయమని జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కొటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ లు పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ లో శ్రీరామ క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ, జవహర్ నగర్ లో ఎక్కువ శాతం పేద ప్రజలే నివసిస్తున్నారని వారికి ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు అవసరమని ఆరోగ్య రక్షణ కోసం శ్రీరామ క్లినిక్ ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. శ్రీరామ క్లినిక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రజలకు అవసరమైన వైద్య సేవలను నిపుణులైన వైద్యులు ప్రజలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్లు పేషెంట్లకు తగిన జాగ్రత్తలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది స్థానిక ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ పల్లపు రవి, బింగి సతీష్, రెడ్డి శెట్టి మహేష్, కాలనీవాసులు హాజరయ్యారు.

## తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**





**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 27(నినాదం):** సంగారెడ్డి పట్టణంలో వాసవి మహా సంస్థాన్ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ప్రభుత్వ అతిథి గృహం వద్ద జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ప్రభుత్వ అతిథి గృహం నుంచి కొత్త బస్టాండ్ కలెక్టరేట్ మీదుగా పాత బస్టాండ్ నుంచి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. జై వాసవి జై జై వాసవి.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు, లలిత సహస్ర పారాయణం చదివారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాన్ని జరిపించారు.

**కలెక్టరేట్ లో వాసవి జయంతి వేడుకలు**

రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా ప్రకటించడంతో కలెక్టర్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. వాసవి మాత చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ కార్యాలయం సూపరింటెండ్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ జయరాం, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూర్ణచందర్, కార్యదర్శి నామా భాస్కర్, వాసవి మహా సంస్థాన్ కోశాధికారి జూలకంటి మల్లేశం, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పుల్లూరి ప్రకాష్, చందా శ్రీధర్ ఇరుకుల ప్రదీప్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాడం రాధా కిషన్, జూలకంటి బుచ్చిలింగం పాల్గొన్నారు.

## మహనీయుల ఉత్సవ సభ కరపత్రం విడుదల చేసిన బక్కి వెంకటయ్య



**దుబ్బాక, ఏప్రిల్ 26 (నినాదం) :** ఈ నెల 30న దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలో నిర్వహించనున్న మహనీయుల ఉత్సవ సభకు సంబంధించిన కరపత్రాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదివారం భూంపల్లి, అక్బర్‌పేట మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన మహనీయులను స్మరించుకోవడం సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే సామాజిక విప్లవానికి నాంది పలికారని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగా పేదలు, బలహీన వర్గాలకు హక్కులు కల్పించి సమానత్వానికి పునాది వేశారని పేర్కొన్నారు. అలాగే బాబు జగ్జీవన్ రామ్ దేశంలో తొలి దళిత ఉప ప్రధానిగా ప్రజాసేవలో నిలిచారని గుర్తుచేశారు. సమాజంలో అసమానతలు లేకుండా ఉండాలన్న మహనీయుల ఆశయాలను నిజం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చీకోడ్ గ్రామంలో నిర్వహించే ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్, దుబ్బాక మాజీ కౌన్సిలర్ అస యాదగిరి, మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, న్యాయవాది బండ నరసింహులు, జిల్లా కన్స్యూమర్ అసోసియేషన్ కుంబాల రవి బండమీద మల్లన్న, ప్రముఖ కవి–గాయకుడు చీకోడు నర్సింలు, అరుణోదయ ఇనుప సురేష్,, దళిత రత్న బిట్ల యాదగిరి టెలికం బోర్డు సభ్యులు వనం కనకయ్య, దుబ్బాక పరుశరాములు కమ్మరి శ్రీనివాస్, ఇనుప శ్రీకాంత్, రమేష్,వనం రాజయ్య బండ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే చోరీకి పాల్పడ్డ దుండగులు





**మిరుదొడ్డి , ఏప్రిల్ 26 (నినాదం) :**మండల పరిధిలోని కాసులబాద్ గ్రామంలో మిట్ట మధ్యాహ్నం ఆదివారం రోజున జరిగిన దొంగతనం కలకలం రేపింది. గ్రామానికి చెందిన పురం శంకర్ కుటుంబ సభ్యులతో కలిసి గజ్వేల్‌లో జరుగుతున్న ఓ వివాహానికి హాజరయ్యేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దుండగులు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువాలో ఉన్న బంగారు నగలను దోచుకెళ్లారు. తాళం పగలగొట్టి ఉండడాన్ని గమనించిన స్థానికులు వెంటనే శంకర్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన ఇంటికి చేరుకున్న బాధితుడు దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

సంఘటన స్థలానికి చేరుకున్న మిరుదొడ్డి ఎస్ఐ సమత కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బంగారం, నగదు ఎంత చోరీకి గురైందనే పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు. క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు. పట్టపగలే ఇళ్లకు తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడుతుండడంతో కాసులబాద్ గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు గస్తీ పెంచి, దొంగలను వెంటనే పట్టుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏఎంసి చైర్మన్



సిద్దిపేట ఏప్రిల్ 26(నినాదం) : నంగునూరుమండలంలోని అన్ని గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలిపారు. ఆదివారం బద్దిపడగ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పేట శంకర్, సర్పంచ్ మంద లక్ష్మి రాజు, కార్యదర్శి రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బాగు శ్రీకాంత్ యాదవ్, ఉపసర్పంచ్ రేపాక రాజేందర్, పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పవన్, డైరెక్టర్లు తిపని రాజేశ్వర్, గాండ్ల రమేష్, ఐలయ్య, రంగు అశోక్ గౌడ్, రంగారెడ్డి, జీవన్ నాయక్, ఆవుల నాగరాజు, కైతి రమేష్, సమ్మి బాబు, తిరుపతి, రాజశేఖర్ రెడ్డి, లాలు నాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీమాత జయంతి

కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్

వాసవి మాత బోధనలు సమాజానికి మార్గదర్శకం

సమానత్వం,సేవా భావం ఆచరణలోకి తేవాలి

యువజన,పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలు



**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్ -26(నినాదం):** ఐ.డీ.ఓ.సీ,పెద్దపల్లిలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయని కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ తెలిపారు.ఆదివారం ఐ.డీ.ఓ.సీ,పెద్దపల్లిలో యువజన, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వాసరి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా లికలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ మాట్లాడుతూ,వాసవి మాత బోధనలు సమాజంలో సమానత్వం,సేవా భావం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు దోహదం చేస్తాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు.మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన,పర్యాటక శాఖ అధికారులు,ఇతర అధికారులు, సిబ్బంది,సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీ మాత జయంతి వేడుకలు



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 26(నినాదం):** ఎలిగేడు మండల కేంద్రంలోని వాసవి మాత జయంతి వేడుకలను మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి చిత్ర పటానికి పూల మాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు యెల్లంకి రాజేశం మాట్లాడుతూ, వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించడం గర్వకారణం అని అన్నారు. రానున్న రోజుల్లో ప్రత్యేక వాసవి మాత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆర్యవైశ్యులకు పిలుపునిచ్చారు.తాటిపల్లి సతీష్ బాబు,రమేష్ బాబు,కేశెట్టి కాశినాథం, విద్యాసాగర్,నాగభూషణం,లక్ష్మణ్ కుమార్, రవి,మల్యాల రమణయ్య,వెంకటేశం,వేణు గోపాల్,పాత మారుతి మరియు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబలితో ఆరోగ్యం



**మంచిర్యాల, ఏప్రిల్ 26(నినాదం):** ఎండ వేడిమి నుంచి అంబలితో ఉపశమనం పొందవచ్చని మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ పేర్కొన్నారు. ఆదివారం కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచిర్యాల బస్టాండ్, మార్కెట్, ఐబీ చౌరస్తా, హమాలీ వాడ, సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ కాలనీ ఏరియాల్లో ఉచిత అంబలి పంపిణీ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో దాహార్తి తీర్చడానికి అంబలి కేంద్రాలు ప్రారంభించామని పేర్కొనారు. ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బాసర క్షేత్రంలో భవేశ్ మిశ్రా, ఇలా త్రిపాఠి ప్రత్యేక పూజలు







నిర్మల్ ప్రతినిధి,?బాసర : ఏప్రిల్ 26 (నినాదం): దక్షిణ భారత దేశంలోనే సుప్ర సిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఆయన సతీమణి ఇలా త్రిపాఠి ఆదివారం నాడు దర్శించుకున్నారు. జిల్లా పరిపాలనా అధి కారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వారు తొలిసారి క్షేత్రాన్ని సందర్శించ డంతో, ఆలయ యంత్రాంగం వారికి ఘన స్వాగతం పలికింది. ఆలయ ముఖద్వారం వద్దకు చేరుకున్న కలెక్టర్ దంపతులకు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఇూ), అర్చక బృందం సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ లోపలికి ఆహ్వానించారు.ముందుగా కలెక్టర్ దంపతులు పవిత్ర గోదావరి నదిని దర్శించుకుని, అనంతరం ఆలయ ప్రాంగణంలోని గణపతి దేవుడికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆ తర్వాత శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి మూలవిరాట్టును దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ.. చదువుల తల్లి కొలువై ఉన్న బాసర పుణ్యక్షేత్రం రాష్ట్రానికే గర్వకారణమని, అమ్మవారి కృపాకటాక్షాలతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు సాగాలని తాను ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే క్షేత్రానికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆలయ అధికారులను ఈ ప్ా ం ద ిం ్ ి ం ా ఆదేశించారు.దర్శనానంతరం ఆలయ మండపంలో అర్చకులు కలెక్టర్ దంపతులకు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారి శేష వస్త్రంతో వారిని సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు బాసర క్షేత్ర విశిష్టతను, త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనుల వివరాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో బాసర తహసీల్దార్, ఆలయ సిబ్బంది, ఇతర రెవెన్యూ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కలెక్టర్ దంపతుల రాకను పురస్కరించుకుని పోలీసులు ఆలయ పరిసరాల్లో గట్టి భద్రతను ఏర్పాటు చేశారు.

# ఇంట్లో పంచాయతీ వీధిలోకి తెచ్చిన కేసీఆర్

కవితతో ఇంట్లో కూర్చొని మాట్లాడితే బాగుండేది

ఆర్టీసీ కార్మికుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఉంటుంది : ఎంపి వంశీకృష్ణ



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 26(నినాదం):** జిల్లా కేంద్రంలోని ఎంపీ వంశీకృష్ణ ప్రెస్ మీట్ లో ఘాటైన వాక్యాలు చేశారు.మాజీ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్, ఇంట్లో సమస్యలను వీధిలోకి తెచ్చారు.కవిత కు ఏం కావాలో ఇంట్లో కూర్చొని సమస్యలను సమన్వయంగా అడిగి తెలుసుకుంటే బీ.ఆర్.ఎస్ పార్టీకి ఇన్ని కష్టాలు వచ్చేవి కావని ఎంపీ వంశీకృష్ణ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బీ.ఆర్.ఎస్,పార్టీ అధికారంలో ఉన్న ప్పుడు ఆర్.టి.సి,కార్మికులు 60 రోజులు సమ్మె చేసినప్పటికీ వారికి ఎలాంటి న్యాయం జరగలేదని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు.కే.టీ.ఆర్,ముఖ్యమంత్రి కావాలన్నా మూర్ఖత్వపు ఆలోచనతో వారి కుటుంబమే సమస్యల వలయంలో చిక్కుకుందని అన్నారు. అప్పటి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆర్.టి.సి, కార్మికులు సమ్మె చేసినప్పుడు కార్మికుల సమస్యలను తీర్చేందుకు దివంగత కార్మిక శాఖ మంత్రి వెంకట స్వామి కార్మికులకు సమస్యలను తీర్చాలని అన్నారు. ఆర్.టి.సి,కార్మికుల సమస్యల పట్ల మంత్రిలు వివేక్, పొన్నం ప్రభాకర్ లు కలిసి కార్మికుల సమస్యలను శూన్యంగా పరిశీలించి ఎన్ని కష్టాలు వచ్చినా ఆర్టీసీ కార్మికులకు సరైన న్యాయం జరిగే విధంగా సరైన నిర్ణయాలు తీసుకుంటారని స్పష్టత చేశారు.కాంగ్రెస్ పార్టీ హయంలోని కార్మికులకు సరైన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.కవిత నూతన పార్టీ ఏర్పాటుతో ఏ పార్టీకైనా నష్టం ఉంటుందని వివరణ కోరగా, కవిత నూతన పార్టీ ఏర్పాటుతో బి.ఆర్.ఎస్,పార్టీకి తప్ప కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం వాటి లేదని ఎంపి వంశీ కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దికుంట మాజీ సర్పంచ్ సజ్జాద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట





ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్, ఏప్రిల్ 26(నినాదం):** గ్రామీణ క్రీడలను ప్రోత్స హించాలనే సంకల్పంతో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదా నంలో కీర్తిశేషులు అల్లాడి అరవింద రావు స్మారక అర్థం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఎస్‌పిఎల్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాలలో వేసవి సమయంలో యువత పెడదోవ పట్టవద్దనే సంకల్పంతో యువ తలో దాగివున్న క్రీడా నైపు ణ్యాన్ని వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, అబ్బయ్య గౌడ్ మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్ టి రమేష్, జిల్లా నిర్వాహకులు సంజీవ్, క్రాంతి, వేముల అనిల్, సతీష్, సిద్ద తిరుపతి, లతోపాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భవేశ్ మిశ్రా

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 26 ,(నినాదం):** నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా భవేశ్ మిశ్రా ఆదివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ముందుగా జిల్లాకు చేరుకున్న నూతన కలెక్టర్‌కు పూర్వపు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్‌లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. కార్య క్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా అధికారులు జీవరత్నం, డా. రాజేందర్, శ్రీనివాస్, నరసింహ రెడ్డి, దయానంద్, భోజన్న, సుధాకర్, విజయలక్ష్మి, రమణ, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ జిమ్.. నిర్లక్ష్యమేల!

-6వ డివిజన్‌లో నిర్వహణ నిల్



**మంచిర్యాల, ఏప్రిల్ 26(నినాదం):** జీవన శైలి మారింది. మారుతున్న కాలంతో పాటు జీవనంలో వేగం పెరిగింది. దీంతో పాటు అలసట, ఒత్తిడి అధికమైంది. ఎన్నో వ్యాధుల బారిన పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వాటిని అధికమించడానికి వ్యాయామం తప్పనిసరి. అందుకు ఓపెన్ జిమ్ లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ప్రజలందరి ఆరోగ్యం కోసం గత ప్రభుత్వం ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేసింది. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నిర్వహణ నిరక్షపు ధోరణి కనిపిస్తుంది. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో మహిళలు, పురుషులతో పాటు చిన్నపిల్లలు నిత్యం వ్యాయామం చేస్తుంటారు. గ్రీన్ మ్యాట్ పూర్తిగా దెబ్బతింది. దీంతో అపరిశుభ్రంగా ఉండటంతో వ్యాయామ సాదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓపెన్ జిమ్ పరిసరాలు వ్యర్థాలతో పేరుకుపోయింది. నిత్యం దుర్వాసన వెదజల్లుతుంది. అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిదులు, స్పందించి కొత్త గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని, అంతేకాక చుట్టూ పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.

## ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా నౌండ్ల సంతోష్ చారి



**మంచిర్యాల, ఏప్రిల్26(నినాదం):** ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ పట్టణానికి చెందిన నౌండ్ల సంతోష్ చారి నియమితులయ్యారు. సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశ్విని కుమార్ హైదరాబాద్ లో నూతన అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు.ఈ సంద ర్భంగా డాక్టర్ అశ్విని కుమార్ గారు మాట్లాడుతూ, గత అధ్యక్షుడి పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అనేక నెలలుగా పరిశీలన జరిపినట్లు తెలిపారు. అనేక మంది అభ్యర్థుల్లో నౌండ్ల సంతోష్ చారి నిజాయితీ, సంఘ కార్యక్రమాల్లో చురుకుదనం, మంచి వ్యక్తిత్వం మరియు సమాజంతో బలమైన అనుబంధం కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందినందున ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఆయన నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెందాలని, సమాజానికి మరింత సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ, నౌండ్ల సంతోష్ చారి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# బస్ షెల్టర్ ప్రారంభం



**మంచిర్యాల, ఏప్రిల్ 26(నినాదం):** ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ ఏర్పాటు చేసినట్లు మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 11వ డివిజన్ లో కార్పొరేటర్ సుదమల్ల హరికృష్ణ గారి ఆధ్వర్యంలో బస్సు షెల్టర్ మరియు చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం వాసవీమాత

**మంచిర్యాల, ఏప్రిల్ 26, (నినాదం):** ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ మాత అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేపర్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలకు కలెక్టర్ కుమార్ దీపక్ సతీ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం అయిన శ్రీ వాసవి మాత జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం కుంకుమ పూజ, సాయంత్రం ఊరేగింపు, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.



ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ దంపతులకు దేవాదాయ శాఖ అధికారి, ఆలయ అర్చకులు, ఆర్యవైశ్య ప్రముఖులు స్వాగతం పలికారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవి జయంతి వేడుకలకు కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, ఆర్యవైశ్య ప్రముఖులు సిరిపురం రాజేశం, కటకం హరీష్, చిలువేరు శ్రీనివాస్, ముక్త శ్రీనివాస్, మాదంశెట్టి సత్యనారాయణ, కొత్త రాజేశం, కేశెట్టి వంశీకృష్ణ, వాసవి క్లబ్ మంచిర్యాల ప్రతినిధులు హాజరై శ్రీ వాసవి మాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వానరాల అడ్డా.. ఆటగాళ్లకు దడ

ప్రగతి మైదానంలో తిష్ట వేసిన కోతులు



**మంచిర్యాల, ఏప్రిల్ 26(నినాదం):** నస్పూర్ పట్టణంలో వానరాల బెడదతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఏ వీధి చూసిన గుంపులు గుంపులుగా కోతులు దర్శనమిస్తున్నాయి. వీటి దాడిలో వృద్ధులు చిన్నారులు మహిళలు గాయపడుతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా ప్రజలు బయటికి రావడానికి భయపడుతున్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ప్రగతి మైదానంలో కోతులు గుంపులు గుంపులుగా తిష్ట వేస్తున్నాయి. మైదానానికి వాకింగ్ వచ్చేవారికి, ఆడుకునేందుకు వచ్చే పిల్లల వెంటపడుతున్నాయి. వేసవికాలం సెలవులు రావడంతో విద్యార్థులు ఆటల కోసం ఉదయం, సాయంత్రం మైదానానికి ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. సింగరేణి అధికారులు స్పందించి మైదానంలోకి కోతులు రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరానికి భారీ స్పందన

సుమారు వందమంది రోగులు వైద్య పరీక్షలు

టిడిఎస్ఏ చైర్మన్ బాలసాని మణిదీప్ గౌడ్

4వ వార్డ్ సభ్యుడు బాలసాని మల్లేష్ ఆధ్వర్యంలో

హాజరైన పి హెచ్ సి వైద్యురాలు నిస్సి క్రిస్టన



**సుల్తానాబాద్, ఏప్రిల్ 26(నినాదం):** ఉచిత దంత శిబిరానికి భారీ స్పందన లభించింద ని టిడిఎస్ఏ చైర్మన్ డాక్టర్ బాలసాని మణిదీప్ గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా ఎలి గేడు మండలం శివపల్లి గ్రామంలో 4వ వార్డు స భ్యులు బాలుసని మల్లేష్ ఆధ్వర్యంలో తెలంగా ణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ చైర్మన్ నే తృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎలిగేడ్ పి హెచ్ సి వైద్యురాలు డా. నిస్సి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. దం త పరీక్షలతో పాటు బీ.పి, షుగర్ పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ క్యాంపులో బాలుసాని మనీదీప్ పాల్గొని సేవలం దించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్ర మానికి మంచి స్పందన తెలియజేసి, ఇలాంటి సేవా కార్యక్రమా లు తరచూ నిర్వహించాలని ప్రత్యేక అభినంద నలు తెలియజేశారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రా మంలో దంత ఆరోగ్యంపై అవగాహన పెంపొం దించడమే లక్ష్యంగా తీసుకున్న చర్యలు విజయ వంతంగా నిలిచాయి.

# వైభవంగా నిమిషాంబ దేవి జయంతి వేడుకలు





**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం):** నకాష్ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ మాత నిమిషాంబ దేవి జయంతి వేడుకలను నిర్మల్ పట్టణం లోని కళానగర్లో ఆలయంలో ఆది వారం అంగరంగ వైభవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వేద పండి తులు ఆధ్వర్యంలో పలువు దంపతు లచే హోమం నిర్వహించారు. పూజా కార్యక్రమానికి నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి, కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావులు ముఖ్యఅతిథిగా హాజరై నిమిషాంబ దేవికి ప్రత్యేక పూజలు చేశారు . అనంతరం మధ్యాహ్నం భక్తులకు బ్రహ్మరౌతు స్రవంతి సునీల్ వర్మ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.. ఈ సందర్భంగా హరిహర మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం నిర్మల్ పట్టణంలోని పుర వీధుల గుండా మహిళలు మంగళ హారతులతో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపు చేశారు .ఈ కార్యక్రమంలో శ్రీ సోమ క్షత్రియ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీ మాత జయంతి వేడుకలు

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం):** నిర్మల్ జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం వాసవి మాత జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. "నిర్మల్ పోలీస్... మీ పోలీస్" అనే నినాదంతో ప్రజలకు చేరువగా ఉండే జిల్లా పోలీసు శాఖ, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఏఆర్ హెడ్క్వార్టర్స్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది వాసవి మాత చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా అధికారులు మాట్లాడుతూ,



వాసవి మాత శాంతికి, ధర్మానికి త్యాగానికి నిలువెత్తు రూపమని కొనియాడారు.వాసవి మాత చూపిన మార్గం సమాజానికి ఎంతో ఆదర్శ ప్రాయం. ఆమె జీవితం మనకు ధర్మం, న్యాయం కోసం ఎలా నిలబడాలో నేర్పిస్తుంది." అని అధికారులు పేర్కొన్నారు.లోక కళ్యాణం కోసం ఆమె చేసిన త్యాగం వెలకట్టలేనిదని, అహింసా మార్గంలో నడుస్తూ సమాజ హితం కోరడమే ఆమెకు మనం ఇచ్చే నిజమైన గౌరవమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ వేడుకల్లో జిల్లా పోలీసు విభాగంలోని వివిధ స్థాయిల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

